క్లుప్తంగా

ఆర్థికసాయం



తొర్రూరు : ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటామని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ పేర్కొన్నారు. డిపో కండక్టర్ సోమ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆమె పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఏడీసీ మల్లికార్జున్, నారాయణ, జిలుకర యాదగిరి, సిబ్బంది రమేశ్, పుల్లయ్య, స్వామి, యాకయ్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం



గూడూరు : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు, అధికారం ఖాయమైందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం గుండెంగ గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో గుండెంగ సర్పంచ్ భూక్యా రవిసింగ్ రాథోడ్‌తో పాటు వార్డు సభ్యుడు రఘు, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన 100 మంది కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



కేసముద్రం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ఆదివారం ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత రాయపురం సాంబయ్య ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాయపురపు సమ్మయ్య, ఎల్లయ్య, కేతిరి ఉప్పలయ్య, అబ్బాస్, భిక్షపతి పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రత దినోత్సవం



కేసముద్రం : ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండలంలోని కల్వల, తాళ్లపూసపల్లి గ్రామాల్లో ఆదివారం ప్లకార్డులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వల సర్పంచ్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీను, కొంతం శ్రీను, శేఖర్, కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి'



గార్ల : నిరుద్యోగ యువతి, యువకులు రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు ఎం.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. గ్రూప్–2 పరీక్ష రద్దయ్యిందనే మనస్తాపంతో హైదరాబాద్‌లో ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. ప్రవళిక కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బి.చందు, సాయికృష్ణ, నిరంజన్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

నెహ్రూసెంటర్ : జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు అప్పిరెడ్డి, మొయినుద్దీన్, ఉపేంద్రాచారి, సుధాకర్, లతీఫ్ పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు షురూ

రథంపై ఊరేగింపుగా తీసుకువెళ్తున్న భక్తులు



నెల్లికుదురు: మదనతుర్తిలో..



గార్ల శివాలయంలో..



జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. అనంతరం వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: వాసవీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు



మరిపెడ: బాలత్రిపుర సుందరీ దేవీగా..



మహబూబాబాద్ రూరల్: శిఖార్‌ఖాన గడ్డలో ..



దోర్నకల్‌లో..



మహబూబాబాద్ రూరల్: భవాని దీక్షల స్వీకరణ



మహబూబాబాద్ రూరల్: బెస్తబజారులో..

కేసముద్రం: దుర్గాదేవి వద్ద పూజలు చేస్తున్న భక్తులు





గూడూరులో కొలువుదీరిన దుర్గాదేవి



కురవి: బస్టాండ్ సెంటర్ వద్ద..



కురవి: వీరన్న సన్నిధిలో అమ్మవారి విగ్రహాన్ని ప్రదక్షిణ చేయిస్తున్న ఆలయ అధికారులు



బయ్యారం: దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

బయ్యారం : బయ్యారంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2000–2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో గురువులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, రఘు, పూర్వ విద్యార్థులు రవీందర్, వెంకటేశ్వర్లు, సురేందర్, నరేష్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కమల్, వీరన్న, సతీష్, రవి, శారద, లాల్‌బీ, నాగమణి, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా పోరాడాలి



మాట్లాడుతున్న కొలిపాక వెంకన్న

కేసముద్రం : రాజ్యాధికారం కోసం, బీసీలంతా ఐక్యంగా పోరాడాలని బీసీ జేఏసీ మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ కులాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు సామల నర్సయ్య, మామిడాల శ్రీనివాస్, జూకంటి కుమార్, కంచ వెంకన్న, రాంచందర్, మురళీ, శ్రీహరి, పోకల శ్రీనివాస్, ఉపేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



కొత్తగూడ: పట్టుబడిన సామగ్రితో పోలీసులు



గార్ల: అంజనాపురం గ్రామంలో..



మహబూబాబాద్ రూరల్ : కేవుల తండాలో..

మహబూబాబాద్ రూరల్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ రూరల్ పోలీసులు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విస్తృత తనిఖీలు చేశారు. ఈ క్రమంలో కేవులతండా గ్రామంలో 50కిలోల నల్లబెల్లం పట్టుబడగా 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో రూరల్ సీఐ రమేశ్, ఎస్సై రాంచరణ్, ఏఎస్సై రమేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ : మండలంలోని రేణ్య తండా, బోరింగ్ తండాలలోని గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఉమ్మడిగా దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన బెల్లం పానకం, గుడుంబాను ధ్వంసం చేశారు. దాడుల్లో గూడూరు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : మండలంలోని ధన్నసరి శివారు రేకుల తండాలో ఆదివారం ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బెల్టు షాపులు, గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. తండాల్లోని బెల్టు షాపుల్లో లభ్యమైన 13 బీర్లను, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు.

బెల్ట్‌షాపు, నాటుసారా స్థావరాలపై..

గార్ల : బెల్ట్ షాపులు, నాటుసారా స్థావరాలపై ఆదివారం పోలీసులు దాడి చేసి మద్యం, గుడుంబాను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ రాజేశ్వరి కిరాణం దుకాణంపై దాడిచేసి మద్యం బాటిళ్లు, అంజనాపురం కేసీఆర్ కాలనీలో నూనావత్ సురేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 250 లీటర్ల బెల్లంపానకం, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొనిపై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ దాడుల్లో సిబ్బంది శ్యాం, మంగీలాల్, రాము పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండలంలోని వాల్యతండా పంచాయతీలో గుడుంబా తయారు చేస్తున్నారనే పక్క సమాచారంతో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40 లీటర్ల గుడుంబా, క్వింటా బెల్లం, 10 కేజీల పటికను స్వాధీనం చేసుకొని 700 లీటర్ల పానకాన్ని ధ్వసం చేశామన్నారు. నాటుసారా తయారు చేస్తున్న గుగులోత్ హరిచంద్, బర్మవత్ రాములు, భూక్యా కిషన్, వెంకన్నలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సన్మానం



పెద్దవంగర : మండల కేంద్రానికి చెందిన పోస్టుమేన్ బోగోజు భద్రయ్యాచారి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావుతో పాటు సహచర ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు భద్రయ్య చారి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అనారోగ్యంతో వార్డు సభ్యురాలి మృతి



సీత(ఫైల్)

దంతాలపల్లి : మండలంలోని బీరిశెట్టిగూడెం 9వ వార్డు సభ్యురాలు గుగులోత్ సీత అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. కాగా, సీత పార్థివదేహానికి జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, రైతుసమితి మండల కోఆర్డినేటర్, మల్లారెడ్డి, సర్పంచ్ నెహ్రూ నివాళులర్పించారు.

వానరాల హల్‌చల్..



కొత్తగూడ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపైకి ఉదయం ఆరు గంటలకే భారీగా కోతులు రోడ్డుపైకి వచ్చాయి. అటువైపుగా వాకింగ్ వెళ్లే వారిని బెదిరిస్తూ దాడికి యత్నించాయి. దీంతో కోతులు రాస్తా రోకో చేస్తున్నాయని అటు వైపుకు ఎవరూ వెళ్లొద్దని చర్చ జరిగింది.

సంక్షిప్త సమాచారం

మోదీ పాలనలో దేశం సురక్షితం

పెద్దవంగర : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉందని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాయ మాటలను నమ్మొద్దని కోరారు. రంగు రాములు, సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

26 నుంచి దర్గా ఉర్సు మహోత్సవం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బేతోలు గ్రామంలో ఈ నెల 26వ తేదీన హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా ఉర్సు మహోత్సవం నిర్వహిస్తున్నామని ఉర్సు కమిటీ సభ్యులు అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిని ఉర్సు మహోత్సవానికి హాజరుకావాలని వారు ఆహ్వానించారు.

దోర్నకల్‌లో బెంచ్‌ప్రెస్ పోటీలు



దోర్నకల్ : స్థానిక జైన్ భవన్‌లో ఆదివారం ఐదు జిల్లాల స్థాయి బెంచ్‌ప్రెస్ పోటీలు నిర్వహించారు. భారత్‌వీర్ వ్యాయామశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం ప్రారంభించారు.

మరిపెడలో మాజీ ఎంపీ సీతారాంనాయక్..

మరిపెడ రూరల్ : మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు, ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ ఆదివారం మరిపెడకు విచ్చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లిన సీతారాం నాయక్ సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేశారు.

చెట్ల నరికివేత

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి శివారులో మాజీ జెడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న తన తోట ప్రాంతంలో ఆదివారం భారీ వృక్షాలను నరికివేయించారు. ప్రధాన రహదారిపై ఉన్న చెట్లను నరికివేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వన ప్రేమికులు, వాహనదారులు పేర్కొన్నారు. చెట్ల కొమ్మలు రోడ్డుకు అడ్డంగా ఉన్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అవి వైరల్ అయ్యాయి.

పరామర్శ

గంగారం : మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఆదివారం పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన గ్రామపెద్ద అల్లెం కాంతయ్య దొర ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యేతోనే అభివృద్ధి సాధ్యం



మరిపెడ రూరల్ : డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమని మండలంలోని దంట్లకుంటతండా సర్పంచ్ గుగులోత్ భరత్‌కుమార్ అన్నారు. స్థానిక పంచాయతీ పరిధిలో నూతన జీపీ భవన స్లాబు నిర్మాణ పనులు ఆదివారం సర్పంచ్ ప్రారంభించారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



మహబూబాబాద్ అర్బన్ : అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



దోర్నకల్‌లో..

మహబూబాబాద్ అర్బన్ : అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. రాపోలు ప్రభాకర్, కొలిపాక వెంకన్న, నాయకులు జనార్దన్, మాలోత్ వెంకన్న, భూక్యా రమేశ్, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని జెడ్పీ కో ఆప్షన్, అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎండి. ఖాసీం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గూడూరు, బ్రాహ్మణపల్లి, ఏపూరు, మర్రిమిట్ట, లైన్ తండా గ్రామాలకు చెందిన జీపీ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా బాలు నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

దోర్నకల్ : స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటేష్, మల్లయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం అకాడమీ వ్యవస్థాపకుడు చిర్ర సతీష్, సత్యసాయి సేవాసమితి అధ్యక్షుడు చిర్ర లింగన్న కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమారపు నవీన్, ఓంకార్, శాంతికుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



గూడూరులో జీపీ కార్మికులకు సన్మానం..



దంతాలపల్లిలో..

గూడూరు: బాణసంచా పేల్చి సంబురాలు చేసుకుంటున్న నాయకులు



నర్సింహులపేటలో..



బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. అలాగే సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పట్టణ, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు



దంతాలపల్లిలో.. | గార్లలో క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ | కురవిలో..



దోర్నకల్‌లో.. | పెద్దవంగరలో.. | బయ్యారం: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు